నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
బుధవారం
06, ఆగస్టు,2025

శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ సూర్యాపేట వారి ఉచిత పశు వైద్య శిబిరం

పెన్‌పహాడ్ ప్రతినిధ ఆగస్టు 5 (నవభూమి): పరిధిలోని దూపాడు గ్రామంలో ,మంగళవారం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో పశు సంవర్ధక శాఖ సూర్యాపేట వారు దూపహాడ్ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఇట్టి శిబిరం ను సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి డా. డి శ్రీనివాసరావు శంకర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సాయి బాబా ట్రస్ట్ వారు ప్రజలకు సేవాభావము తో ప్రతి గ్రామములో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఇట్టి అవకాశాన్ని పశువులు కలిగిన రైతు సోదరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సత్యసాయి సేవ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి సుబ్బారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, మరియు ఆ సంస్థ సభ్యులు , పెన్ పహాడ్ మండల పశు వైద్యధికారి డా. అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యధికారి డా.ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశు వైద్యాధికారులు డా. జయసుధ, డా. శ్రీకాంత్ మరియు సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, మై బెల్లి నగేష్, వెంకన్న పాల్గొన్నారు, దుపహాడ్ గ్రామంలో మంగళవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరంలో 55 గేదలకు, 10 పశువులను వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు, 20కేజీల ఖనిజా లవణం, 20లీటర్లు కాల్షియమ్ ను పాడి రైతులకు పంపిణి చేయటం జరిగిందని తెలిపినారు.

బీసీ రిజర్వేషన్ పట్ల కేంద్రం చిత్తశుద్ధితో ప్రవర్తించాలి

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

గరిడేపల్లి-నవభూమి :ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణ ను చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అట్టి బిల్లును శాసనసభలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే గత నాలుగు నెలల కాలంగా ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగ బండ గ్రామంలో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఉద్యమిస్తుంటే ఉద్యమాన్ని తప్పు దోవ పట్టించేందుకు ఒకపక్క బిజెపి ధర్నాలు చేయడం మరో పక్క బిఆర్ఎస్ అనుబంధ సంఘం తెలంగాణ జాగృతి వారు నిరాహార దీక్ష చేయడం చూస్తుంటే సురభి నాటకాలు గుర్తుకొస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు.జనాభా దాబాషా ప్రకారం ఏ కులం జనాభా ఎంత ఉంటే శాస్త్రీయంగా ఆయా కులాలకు అదే దామాషా పద్ధతిలో విద్య ఉద్యోగం ఉపాధి రంగాల్లోనూ మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కల్పిస్తే అందరికీ స్వాతంత్ర ఫలాలు అందుతాయని అందరూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని తద్వారా దేశం పురోగతి సాధిస్తుందని ఆయన అన్నారు జనాభాలో 50% పైగా ఉన్న బీసీలు అభివృద్ధి చెందకపోతే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్వాతంత్ర వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న నేటికీ బీసీలు ఓట్లు వేసే యంత్రాలు గానే ఉన్నారని ఇకనైనా ఇప్పుడైనా బీసీలు కళ్ళు తెరిచి తమ న్యాయమైన హక్కులకై ఉద్యమించాలని, దేశవ్యాప్తంగా కులగణన జరిపి, చట్టసభల్లో అనగా పార్లమెంటు మరియు అసెంబ్లీలో 50% సీట్లు బీసీలకు రిజర్వ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య సిపిఐ జిల్లా సభ్య సభ్యులు యల్లావుల రమేష్ మెండే లింగరాజు జక్కుల రమణ పాల్గొన్నారు

924 జీవోని రద్దు చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం

రూ.26 వేల ఇవ్వాలి: ఎస్కే యాకూబ్ డిమాండ్

గరిడేపల్లి నవభూమి: గరిడేపల్లి లో ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ ఉమా అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే యాకుబ్ మాట్లాడుతూ 924 జీవోని రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని యాకూబ్ డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారులకు వచ్చి 17 నెలలు దాటిన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కనకంజిలో ఉందని యాకూబ్ అన్నారు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు ఇచ్చి కార్మికులకి అవసరం వచ్చిన సందర్భం బట్టి సెలవులు ఇవ్వాలని నెలకు 5 రోజులైనా సెలవు ఉన్నట్లయితే కార్మికులు ఫ్రీగా డ్యూటీ చేయడానికి వెసులుబాటు కలుగుతుందని అన్నారు కార్మికులకి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు అర్హులైన వారిని నియమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అరుణ భవాని నాగమణి నిర్మల సుహాసిని సైదమ్మ వీరమ్మ జానమ్మ హేమలత సుధా ఉమా మల్లేశ్వరి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

తల్లి పాల ప్రాధాన్యతను మహిళల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 5:- తల్లి పాలకున్న ప్రాధాన్యత మహిళల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి అన్నారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధి మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన తల్లి పాలవారోత్సవాలలో ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆ దిశగా అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కెమోయిద్ మాట్లాడుతూ గర్భిణీలందరూ హాస్పిటల్లో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం కలిసి పని చేయాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.రాధిక మాట్లాడుతూ గర్భిణీలందరూ అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహారం తీసుకుంటూ ప్రసవించిన గంటలోపు బిడ్డకి ముర్రుపాలు పట్టాలన్నారు. అదేవిధంగా 6 నెలలు వచ్చిన తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం పెట్టాలి, ఈ విధంగా బిడ్డకి 2 సంవత్సరాలు వచ్చే వరకు తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ స్వరూపరాణి, హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ, విజయ, సరిత, ఏఎన్ఎం, ఆశాలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

◆ మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ధర్నా

మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 5, నవభూమి ప్రతినిధి: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా స్టీరింగ్ కమిటీ బాధ్యులు ఏ. మురళీకృష్ణ, బలాష్టి రమేష్, భాస్కర్‌ల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవితలు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినా పెండింగ్ డీఏల విడుదల, పీఆర్‌సీ అమలు, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాట ప్రణాళిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 23న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యా శాఖలో పర్యవేక్షణ బలోపేతం కోసం కొత్త జిల్లాలకు డీఈఓ పోస్టులు, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓలు, మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెన్షనర్ల బిల్లులు, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు 5,571 పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీలు కల్పించాలని కోరారు.అదే విధంగా గురుకుల విద్యాసంస్థల టైమ్‌టేబుల్ సవరించాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దతిలో వేతనాలు చెల్లించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస్ శ్రీనివాస్, గురుకుల పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ముత్తయ్య, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ నాయకులు అజయ్ సారథి, ముత్య వెంకన్న, సమ పాపయ్య, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యాకూబ్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, ఉపాధ్యాయ దర్శిని ప్రతినిధులు ఎస్.ఉపేందర్ రెడ్డి, కే. నాగమల్లయ్య, వై. సాయిబాబు, మల్లెల సాంబయ్య, కొండం జనార్దన్, బానోత్ హరి, గుగులోతు కిషన్, ఏ. శ్రీకల, సబియా భాను, మంజుల, స్వరూప, నాగరాజు, జి. వివేక్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి ఈ ధర్నాకు మద్దతు తెలిపారు.

రైతులకు సాగునీరు అందించే వరకు

పోరాటం చేస్తాం:మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ

చిన్నంబావి ఆగస్టు 5 నవభూమి: చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న , ఉల్లిగడ్డ, వరి వివిధ రకాల పంటలు వేలాది ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారు. 36 డిస్ట్రిబ్యూటర్ కాల్వలకు సాగునీరు అందియలేని కాంగ్రెస్ ప్రభుత్వము. జూరాలకు సంబంధించిన అధికారులు వర్షాకాలము జూరాల, రామన్ పాడులో పుష్కలంగా నీరు ఉన్న గోపాల్ దిన్నె రిజర్వాయర్ నుంచి నీరు అందించలేక రైతుల పంటలు ఎండిపోయే దశకు తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము, సంబంధిత అధికారులు. చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జడ్పిటిసి కేస్ రెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు 36 డిస్ట్రిబ్యూటర్ మెయిన్ కాలువను సందర్శించి రైతుల పంట పొలాలను పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. చిన్నంబావి మండలం చివరి ఆయకట్టు ప్రస్తుతము వర్షాలు రాక పంటలు ఎండుతున్నాయని తక్షణమే చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి అందించకపోతే చిన్నంబావి మండల రైతాంగం పంటలను కాపాడుకోవటం కోసం రైతుల పక్షాన ధర్నా కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు, ఇరిగేషన్ శాఖ ఆఫీసుల ముందు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కెసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, తో పాటు మండల మాజీ అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్, మరియు మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, సీనియర్ నాయకులు గంగేశ్వర్ గౌడ్, మహిచంద్, శివ యాదవ్, బాబు రెడ్డి, సత్యం యాదవ్, సహదేవ్, జింకల రమేష్, శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

బదనాం చేయడానికే బరాజ్‌లను ఎండబెడుతాండ్లు

◆ పెద్దపల్లి జిల్లా బిడ్డలకు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై అవగాహన ఉండాలి ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

◆ కళ్లముందు నీళ్ళు వృధా పోతుంటే గుండె అవిసిపోతాంది ◆ కక్షకట్టి చుక్కనీళ్లు ఆగకుండా గేట్లు తెరిచి పెట్టిండ్లు

రామగిరి, ఆగస్టు 05 నవభూమి న్యూస్:బీఆర్ఎస్ పార్టీని, మాజీ సీఎం కేసీఆర్‌ను బదనాం చేయడానికే బరాజ్‌లను బండ్‌పెట్టి ఎండబెడుతాండ్లని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ లతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలు వేసి నీళ్ల ఆపుకునేటోళ్లం కానీ మేడిగడ్డ బరాజ్‌లో రెండు పిల్లర్లు కుంగిపోతే తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి నీళ్ల ఆపాల్సి ఉండగా కేవలం బీఆర్ఎస్ పార్టీ ని, కేసీఆర్‌ను సమాజంలో చులకన చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు కలిసి పని చేస్తున్నాయని, అర్థరహితమైన ఆరోపణలతో కాలం వెళ్లదీస్తూ ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. సోమవారం కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనలో అక్కడి వెళ్లిన తాము గోదావరినది నిండా నీళ్లు వృధాగా పోతుంటే గుండెలు పగిలి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్ని బరాజ్‌ల గేట్లు ఎత్తి వేశారని, కనీసం వర్షాలకు వచ్చే నీళ్లు కూడా ఆగకుండా గేట్లు ఎత్తి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్, ముంబై నుంచి వచ్చిన ఇంజనీర్లు సైతం అన్నారం బరాజ్‌ను పరిశీలించి ఇక్కడ ఏమీ కాలేదని నిర్ధారించినా ప్రభుత్వం మాత్రం నీళ్ల ఆపడం లేదని, అన్నారం ప్రజలు కూడా ఇదంతా చెప్తున్నారని, సామాన్యులకు తెలిసిన విషయం కూడా పాలకులకు తెలియకపోవడం విడ్డూరమని అన్నారు. పెద్దపల్లి జిల్లా బిడ్డలు కాళేశ్వరం ప్రాజక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, అవసరమైతే బరాజ్‌లను సందర్శించి రావాలన్నారు. కక్షకట్టి సమాజాన్ని ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రకృతి శిక్షిస్తుందని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఖతమైనట్లేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రైతుల సబ్సిడీకి బ్లాక్ చెయిన్ టెక్నాలజీని అమలుచేయాలి

జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(5) రైతులకుపారదర్శకంగా సబ్సిడీలను అందజేయడం కోసం కేంద్ర ప్రభుత్వం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వెంటనే అమలు చేయాలని వరంగల్ ఎంపీ, డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో గళ మెత్తారు.వరంగల్ జిల్లాలో రైతుల భూరికార్డులను డిజిటలైజేషన్తో బ్లాక్‌చెయిన్ ఆధారంగా రూపొందించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్‌లో ఈఅంశాన్నిప్రస్తావించారు. దీనివల్ల రైతులుమోసపోకుండా,సబ్సిడీలు నేరుగా అర్హులైన వారికి అందుతాయని ఎంపీ డా.కడియం కావ్య వివరించారు.ఈసంద ర్భంగా ఎంపీ డా. కడియం కావ్య తెలంగాణలో ఏవైనా పైలట్ ప్రాజెక్టులున్నాయా,?బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఎప్పుడు అమలు చేస్తారనే? ప్రశ్నలను కేంద్రాన్ని అడిగారు.ఈప్రశ్నకు కేంద్రగ్రామీణా అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ లిఖిత పూర్వక%శీ%గా సమాధానమిచ్చారు.దేశవ్యాప్త%శీ% డిజిటల్ ఇండియా ల్యాండ్‌రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (డిఐఎల్ ఆర్ ఎం పి) ప్రస్తుతం అమలులో ఉందని తెలిపారు.అయితే బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఈప్రోగ్రామ్‌లో భాగంగా లేదని కనుక దానిని ఎప్పుడుఅమలు చేస్తారో?ప్రస్తుతం చెప్పలేమని తెలిపారు.ఈనేపథ్యంలో వరంగల్ ఎంపీ మాట్లాడుతూ, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ అమలుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేసారు. ఈవిధానతో భూ రికార్డులను ఎవరూ నకిలీ చేయలేరని, ఎటువంటి మోసాలు లేకుండా రైతులకు సబ్సిడీలు నేరుగా అందుతాయని, రైతులకు అందించే ప్రభుత్వ పథకాలు సజావుగా అమలవుతాయని స్పష్టంచేశారు.రైతులకుఉపయోగ పడే ఈఆధునిక టెక్నాలజీ అమలుపై కేంద్రప్రభుత్వంమరింత దృష్టిపెట్టాలని ఎంపీ డా. కడియం కావ్య ఈసందర్భంగా కోరారు.

గాంధీనగర్ అంగన్వాడీలో తల్లి పాల వారోత్సవాలు

మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 5:- తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల గాంధీనగర్ సెక్టార్ శాబునగర్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమా బేగం. మహమ్మద్ మాట్లాడుతూ ప్రసవించిన తర్వాత వచ్చే ముర్రుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని, ముర్రుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని పాలు త్రాగించడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకాతో సమానమన్నారు. బిడ్డకు 6 నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు. గృహ సందర్శనలో 6 నెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు.పిల్లలకు హైజినిక్ గురించి వివరిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శివలీలా, మాధవి, లత, షాహిదా, పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు

ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన సాగుతుంది

మిర్యాలగూడ ఆగస్టు 5:- ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన సాగుతుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో మిర్యాలగూడ పట్టణంలోని 39వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రజా మనసు గెలుచు కున్నామన్నారు. కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఎ.సలీం, 39వ వార్డ్ ఇంచార్జి చాంద్ సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 39 వ వార్డు ముఖ్య కాంగ్రెస్ నాయకులు ,వార్డ్ మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్రదర్స్ పాల్గొన్నారు.

న్యాయవాదులకు క్రీడలపోటీలు ప్రారంభించిన ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 5:-మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించికొని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ ఆధ్వర్యంలో క్యారం బోర్డ్, చెస్ తదితర క్రెడలను ముఖ్య అతిథి ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు ప్రారంభించారు. ప్రతి జాతీయ పండగల సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రీడల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, పద్మయ్య, గంగాభవాని, కస్తూరి నాగేందర్, ఎండి.ఇబ్రహీం, జె.శ్రీనివాస్, పూసపాటి పరమేష్, రాయారపు భాస్కర్ నాయుడు, అలుగుబెల్లి భూపతిరెడ్డి, స్వరాజ్యం. ఆస్మా, నాగరజు,కిరణ్ పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
బుధవారం
06, ఆగస్టు,2025

సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన భీం భరత్

చేవెళ్ల, ఆగస్టు 05, నవభూమి :సీఎం సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీంభరత్ అన్నారు. మంగళవారం అజీజ్ నగర్ లోని స్వగృహంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ నిధి ద్వారా వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు కొండంతభరోసా కల్పిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం 3,48,500 రూపాయల విలువైన సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , నవాబ్ పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ , చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య , మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు , చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , చేవెళ్ళ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముక్తాపూర్ మాదిగ మహాజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 05 భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో మంగళవారం మాదిగ మహాజన సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కొండమడుగు రామేశ్వర్, ఉపాధ్యక్షులుగా కొండమడుగు బాలయ్య, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరేందర్, సహాయ కార్యదర్శిగా పోతగల మల్లయ్య, కోశాధికారిగా కొండమడుగు బాలయ్య, ప్రచార కార్యదర్శిగా కొండమడుగు రాములు, కార్యవర్గ సభ్యులుగా కొండమడుగు భీమయ్య, కొండమడుగు పాండు, కొండమడుగు మల్లయ్య, కొండమడుగు యాదగిరి, పోతగళ్ళ ధనంజయ, కొండమడుగు ఉప్పలయ్యలను ఎన్నుకున్నారు.

14 గ్యాస్ సిలిండర్ల సీజ్

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 05 భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో వివిధ హోటల్స్ చికెన్ సెంటర్లలో జిల్లా సివిల్ సప్లై డిటి బాలమణి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల బదులు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్న 14 సిలిండర్లను స్వాధీనం పరుచుకున్నారరు. ఈ సందర్భంగా డి.టి. బాలమణి మాట్లాడుతూ గృహావసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాల కోసం వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో బోనాల ఉత్సవం

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 05 భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ సంప్రదాయ దుస్తుల పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థులు పోతరాజుల , అమ్మవారుల వేషధారణలు అలరించాయి, విద్యార్థులలు బోనాలను సిద్ధం చేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ఉత్సవాలను ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొంగర కృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంతులు మధు బాబు, ఉపాధ్యాయుల సంగీత, పద్మ,కృష్ణ ,రేణుక ,పల్లవి, లలిత ,భాగ్య ,తదితరులు ఉన్నారు.

కోదండ రామాలయంలో సామూహిక కుంకుమార్చనలలో పూజలు చేస్తున్న మహిళలు

నేరేడుచర్ల ఆగస్టు 05 ప్రతినిధి: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లోని తాహసిల్దార్ కార్యాలయం సమీపంలోనిశ్రీ కోదండ రామాలయంలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం లక్ష్మీ అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో ఆలయంలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన అమ్మవారి వెండి ప్రతిమకు అభిషేకం చేసి అమ్మవారికి భక్తులచే సామూహిక కుంకుమ అర్చన చేయించారు, అభిషేకాలు కుంకుమార్చనలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించారు, ఈ పూజా కార్యక్రమాల లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతంసత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణ రావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి జెట్టి వెంకటేశ్వర్లు, మాస్కెట్టి సైదయ్య, రాచకొండ విజయ్, దేవేందర్, కొణతం చిన్న లచ్చిరెడ్డి,కాంపెల్లినారాయణరెడ్డి, రాచకొండ చంద్రశేఖర్, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి లతోపాటు మహిళాభక్తులు పాల్గొన్నారు

కల్లూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

నేరేడుచర్ల ఆగస్టు 05 ప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కల్లూరు గ్రామంలో టీయూడ బ్యూజే, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొంజేటి సత్యనారాయణ , టీయూడబ్యూజే, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ వారు మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి కంటి పరీక్షలు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన కొంతమందికి కంటి ఆపరేషన్ చేయవలసి ఉండగా ఉచితంగా చేయిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కొంజేటి సత్యనారాయణ, చలసాని శ్రీనివాసరావులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్వాతి, మదన్, గ్రామ ప్రముఖులు కొడాలి పట్టయ్య, కొడాలి భాస్కర్ రావు, బుడిగె వెంకటేశ్వర్లు, వీరపునేని మురళి, కొండయ్య, సంకబుడ్డి శ్రీను, పోలంపల్లి వీరస్వామి, బుడిగె సాంబయ్య,మేకపోతుల శ్రీనివాస్, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, మేకపోతుల నాగరాజు, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, పొలంపల్లి వీరస్వామి, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, కృష్ణ పాల్గొన్నారు.

జనజాగృతి సొసైటీలోగో ఆవిష్కరణ

షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :జన జాగృతి సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ కొత్తగా రూపొందించిన లోగోను రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ చంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు సమాజంలో పలు మార్పులకు పునాది వేశాయని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం, హక్కులపై అవగాహన కల్పించడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. “సేవా దృక్పథంతో పాటు సమర్థ కార్యాచరణ ఉండే సంస్థలు మాత్రమే దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపగలవు” అని అన్నారు.కార్యక్రమంలో జేజేస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ, “జన జాగృతి సొసైటీ ద్వారా రాబోయే రోజుల్లో ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతాము. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్య, సామాజిక న్యాయం అంశాలపై ఉద్యమాలు కొనసాగిస్తాం” అని చెప్పారు.ఇక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం ప్రవీణ మాట్లాడుతూ, “సంస్థ లక్ష్యాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి. ఈ సందర్భంగా వందల సమర్పణగా సేవా శ్రద్ధను పంచుకుంటున్నాం” అని వివరించారు.కార్యక్రమంలో జేజేస్ రాష్ట్ర కోశాధికారి మరియు సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు గారు పాల్గొని, సంస్థ నూతన నిర్దేశాలపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, “నైతిక విలువలతో కూడిన సేవా కార్యక్రమాలు సమాజం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి. యువత ఈ సంస్థ ద్వారా సామాజిక బాధ్యతను గుర్తించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమం పట్ల హాజరైన సభ్యులు ప్రశంసలు తెలిపి, భవిష్యత్తులో మరింత సమర్థంగా పనిచేయాలని సంకల్పించుకున్నారు.

ఆడ పిల్లల రక్షణ కొరకే

“ బేటి బచావో - బేటి పడావో” పథకం

- **జిల్లా మహిళా సాధికారత ఇంచార్జి మిషన్ కో ఆర్డినేటర్ అనూష**
- **కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు**

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది అనూష మహిళలకు బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత ఇంచార్జి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ... మహిళలకు కేంద్ర ప్రభుత్వం బేటి బచావో- బేటి పడావో పథకం ముఖ్యంగా ఆడపిల్లల రక్షణ,విద్య కోసం ప్రారంభించారని,ఆడ,మగ సమానమేనని, బాల్య వివాహాలు నేరమని,లింగ వివక్షత చూపవద్దని మరియు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పించారు.ఇద్దరూ ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలని, గర్భిణీలకు,బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181 ను ఉపయోగించు కోవాలని,18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098,వృద్ధులు 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లను ఉపయోగించు కోవాలని తెలిపారు.సీజనల్ వ్యాధుల ప్రాబలుతున్న దృష్ట్యా ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు ప్రతి శుక్రవారం,మంగళవారం విధిగా గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి,డ్రై డే ప్రాముఖ్యత గురించి వివరించి గ్రామాల్లో డ్రై డే నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక,డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత,డాక్టర్ హారిక, ఏంఎల్ఎచ్పి డాక్టర్ సుమన్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల,వైద్య సిబ్బంది,మహిళా హెల్త్ అసిస్టెంట్ లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు,బాలంత స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు

జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(5)మామునూరు ఎయిర్పోర్ట్, డెవలప్మెంట్కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యేలు,కడియం.శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి గంద్ర.సత్యనారాయణ రెడ్డి,కె.ఆర్.నాగరాజులు మర్యాద పూర్వకంగా కలశారు.శాలువాతో ఘనంగా సత్కరించి పుచ్చగుచ్చాన్ని అందజేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధి పనులు, ఎయిర్ క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలంటూ కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు.న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్కు ఆమోదం తెలిపినందుకు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు.తెలియ జేశారు.ఈసందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూవినతిపత్రంఅందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైనమౌలికసదుపాయలు త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు.ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆభూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ

తెలియజేశారు.మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పర్యాటకం వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లుతెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

జనగామ నవభూమి ప్రతినిధి:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,వర్షాకాల నేపథ్యంలో జాగ్రత్తలను పాటించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఘనపూర్లోని తెలంగాణ సాంఘిక ఆశ్రమ పాఠశాల హాస్టల్లు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా హాస్టల్లసానిటేషన్ నిర్వహణ,అలాగే వంటగదినికలెక్టర్ పరిశీలించారు.వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు ఎక్కడఆగకుండాచూడాలని ఆన్నారు. పిచ్చిమొక్కలనుఎప్పటి కప్పుడుతొలగిస్తూఉండాలన్నారు వంటగదిని పరిశీలిస్తూ వంటకు ఉపయోగించే ప్రతివస్తువు నాణ్యతతో ఉండాలని, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. వంటకి ముందు ఆతరువాత కూడా వంటగదిని నీట్గా కడిగి పెట్టుకోవాలన్నారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, వంద శాతం ఉత్తిర్ణతవచ్చేలాకష్టపడాలన్నారు ఇబ్బందిగా ఉండే సబ్జెక్ట్ లా మీద మరింతఫోకస్పెట్టిచదవాలన్నారు ఎలాంటి మొహమాటం లేకుండా అర్థంకానీ పాఠాలను ఉపాధ్యాయులను అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలన్నారు కంప్యూటర్ క్లాస్ రూమ్లో ఉన్న విద్యార్థులుఏంనేర్చుకుంటున్నారుఎలా ఉన్నారని?కలెక్టర్ తెలుసు కున్నారు.అనంతరం సిహెచ్ని సందర్శించి ఓపి, సిబ్బంది, రిజిస్టర్లను పరిశీలించారు.సీజనల్ వ్యాధులనేపథ్యంలోఅప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు ఓపికొచ్చేప్రతిపేషెంట్కిమలేరియాడెంగ్యూ, చికెన్ గున్యా పరీక్షలు జరపాలన్నారు.ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలని ఆన్నారు.ఇన్ పెషేంట్ వార్డ్ను సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.డాక్టర్లు అందు బాటులోఉంటున్నారా?మందులు సమయానికి ఇస్తున్నారా? అని పెషేంట్లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం (పిఏసిఎస్)ను తనిఖీ చేసి పలు సూచనలు చేసారు.ఒకే రైతు రిపీటెడ్ గా వచ్చినట్లయితే వారిని గుర్తించి డాక్యుమెంట్స్ పరిశీలించి వెరిఫై చేసిన తరువాతనే వారికి యూరియా ఇవ్వాల్సిందిగా సూచించారు.జిల్లాలో యూరియా సరిపడ ఉందని ఎక్కడ కూడా కొరత అనేది లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనితెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని, తహసీల్దార్,వైద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు



కెజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిఇసిఒ అరుంధతి

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 5:- మిర్యాలగూడ మండలం అవంతిపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం జెండర్ ఇక్వాలిటీ కో ఆర్డినేట్ ఆఫీసర్ అరుంధతి ఆకస్మికంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలలో పఠన సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. స్టోర్ రూం, వంట గది, పరిసరాలు పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ ఉన్నారు.

మిర్యాలగూడకు చేరుకున్న ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర

స్వాగతం పలికిన సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 5:- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర మంగళవారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. పట్టణంలోని సుందరయ్య చౌరస్తా వద్ద సైకిల్ యాత్రకు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దబ్బికార్ మల్లేష్, ఐద్వా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి, రవినాయక్ స్వాగతం పలికారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ రాజీ లేని పోరాటాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు గోవర్ధన, అరుణ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు కమ్మంపాటి శంకర్, జిల్లా అధ్యక్షులు నరేష్ నాయకులు సైదానాయక్, జగన్నాయక్, వీరన్న, రవీందర్, రమేష్, కావ్య, కిరణ్, స్పందన, ప్రసన్న, సంతోష్ పాల్గొన్నారు.

100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 65వరోజు

పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తింపు

నేరేడుచర్ల ఆగస్టు 05 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ గారి ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 65వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 05.08.2025 మంగళవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 09వ వార్డులోని హైస్కూల్ బ్యాక్ సైడ్ నందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %ఁ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి పైడి ని డ్రై-జి గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 09వ వార్డులోని హైస్కూల్ బ్యాక్ సైడ్ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి %ూన+% సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు %క్తీవవ్ ఎవఅసశీతీం% లకు %జ×+% గ్రూపులు ఏర్పాటు చేయుటకు %వీవజూఖి క్రా% లు సర్వే నిర్వహించటం జరిగినది. 09వ వార్డులోని హైస్కూల్ బ్యాక్ సైడ్ నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ %క్రా% శ్రీ జి. శ్రీనివాస రావు గారు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా %క్రా% లు, ప్రజా ప్రతినిధులు, %ూన+% సభ్యులు, మరియు ప్రజలు హాజరయ్యారు.





నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
బుధవారం
06, ఆగస్టు,2025

వ్యక్తిపై దాడికి పాల్పడిన నిందితుని అరెస్ట్

రామకృష్ణాపూర్-నవభూమి: పట్టణంలోని స్థానిక గద్దెరాగడిలోని భవాని రెస్టారెంట్ వద్ద ఆదివారం ఓ యువకుడిపై దాడికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 03వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో, గద్దెరాగడికి చెందిన ఊటూరి హరీష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ భవాని రెస్టారెంట్ వద్దకు వెళ్ళాడు.అక్కడే ఉన్న పంగ శ్రీధర్ అనే వ్యక్తి తనకు మద్యం ఇప్పించాలని హరీష్‌ను కోరగా అందుకు హరీష్ నిరాకరించడంతో పంగ శ్రీధర్ తన స్నేహితులైన కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలతో కలిసి హరీష్‌పై దాడికి పాల్పడ్డారు. వారు హరీష్‌ను చేతులతో, కాళ్లతో తీవ్రంగా కొట్టి, ప్రాణహాని తలపెడతామని బెదిరించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఈ కేసులో పాత నేరచరిత్ర కలిగిన ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని సీఐ వెల్లడించారు.పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులు కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో మద్యం సేవించి రోడ్లపై తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

పెంచికల్ దిన్నె గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ

నేరేడుచర్ల ఆగస్టు 05 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట్ రెడ్డి సహకారంతో మంగళవారం పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో నూతనంగా కార్డులు 67 కుటుంబాలకు మరియు కుటుంబ సభ్యుల యాడింగ్ 100 కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య , మండల నాయకులు కొంజేటి జ్యోతిబాబు, వీరమాచనేని కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు , మండల నాయకులు వల్లం శెట్ల కృష్ణయ్య , గ్రామ శాఖ నాయకులు కోడి బిక్షం , కందుల వెంకటేశ్వర్లు , కోడి సైదులు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ , రేషన్ డీలర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి పొలంలో నీమ్ ఆయిల్ ఉపయోగాల గురించి గడ్డిపల్లి కెవికె విద్యార్థులకు అవగాహన

నేరేడుచర్ల ఆగస్టు 05 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలో, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లాలో విత్తన శుద్ధి, జీవ విత్తన ఎరువులు మరియు వరి పొలంలో నీమ్ ఆయిల్ ఉపయోగాల గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. గడ్డిపల్లి కెవికె విద్యార్థులు నేరేడుచర్ల ఏఈఓ సంధ్యా మేడమ్ మరియు స్థానిక రైతుల సమక్షంలో మన రోజువారీ జీవితంలో సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది

నరసయ్య గూడెం గ్రామ రైతులకు జీవన ఎరువుల పట్ల వ్యవసాయ శాఖ విద్యార్థుల ప్రదర్శన

నేరేడుచర్ల ఆగస్టు 05 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నరసయ్యగూడ గ్రామంలో రైతులకి జీవన ఎరువుల పట్ల వరి పంటలకు కలిగే లాభాల గురించి వ్యవసాయ శాఖ విద్యార్థులు వివరించడం జరిగింది. ప్రస్తుత మన జీవనశైలిలో రైతులు వినియోగిస్తున్నటువంటి రసాయనిక ఎరువులు వాడకం వలన సారవంతమైన నేల కి ప్రకృతిలో జరిగే పర్యావరణ నష్టానికి రైతులు వినియోగిస్తున్నటువంటి రసాయనిక ఎరువులను ఆపివేసి రైతులందరూ ప్రకృతి సహజసిద్ధమైనటువంటి జీవన ఎరువుల వాడకాన్ని ప్రతి రైతు వినియోగించాలని ఆర్.ఏ. డబ్ల్యూ.ఈ.బి (రూరల్ డెవలప్మెంట్ ఎక్స్టీరియన్స్ ప్రోగ్రాం) ద్వారా అగ్రికల్చర్ శిక్షణకు వచ్చిన సాంస్కృతిక యూనివర్సిటీ విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానంతో రైతులకు జీవన ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిగ్రీ పొందిన విద్యార్థులు బి.కేదార్నాథ్, పి. సంజయ్, కే.ప్రణీత్ కుమార్ ఆర్.మనోజ్, ఆర్.విష్ణు, జే. అరుణ్ కుమార్ మరియు మండల వ్యవసాయ శాఖ సహాయ అధికారి అన్వేష్. రైతులు కే.నారాయణ ఎం. వెంకన్న డి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రంజక పాలన సాగుతుంది

మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 5:-మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని 35వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలన సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రజా మనసు గెలుచుకున్నామన్నారు. కార్యక్రమంలో 35వ వార్డ్ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, మహిళలు,యువత, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దైద కాశయ్య, గూడపూరి శ్రీనివాస్, చిన్న పంగ్ శ్రవణ్ కుమార్, ఊర రామకృష్ణ, శివమణి, రాజా, శివ, అరవింద్, రఘు పాల్గొన్నారు.

శ్రీ దత్తాత్రేయస్వామి ఆలయంలో

హనుమాన్ చాలీసా పారాయణం

◆ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ ప్రధాన పూజారి శ్రీ రాంభట్ల కృష్ణమోహన్ శర్మ

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయస్వామి ఆలయంలో శ్రావణ మాసం రెండవ మంగళవారం సందర్భంగా 41 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ హనుమాన్ చాలీసా పారాయణం మహాదేవపూర్ మండలం బెగుళూర్ గ్రామానికి చెందిన భజన బృందం మరియు గ్రామ ప్రజలు,హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి శ్రీ రాంభట్ల కృష్ణమోహన్ శర్మ హనుమాన్ చాలీసా చేయడం వల్ల ఏమి జరుగుతుందో భక్తులకు వివరించాడు.పురాణాల ప్రకారం,హనుమాన్ చాలీసా అనేది ఆంజనేయ స్వామి శక్తిని వివరించే శ్లోకం అని,హనుమాన్ చాలీసా ను పఠించడం వల్ల శని దోషం నుంచి విముక్తి లభించడంతో పాటు అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.హిందూ పురాణాల ప్రకారం,అత్యంత ధైర్యం,ఎక్కువ బలం ఉన్న దేవుళ్లలో హనుమంతుడు ఒకరు అని,శ్రీ రామునికి పరమ భక్తుడు వాయు పుత్రుడు అని, హనుమంతుడి ఆరాధన వల్ల తాము ఏ పని చేసినా సులభంగా విజయం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని అన్నారు.ఆజన్మ బ్రహ్మచారి అయిన ఆంజనేయుడు చిన్న తనంలో ప్రకృతి ప్రతికూల సంఘటన కారణంగా వాయు పుత్రుడు తన చిన్న తనంలోనే సూర్యుడిని చూసి మామిడి పండు అనుకుని తినబోయాడని అప్పుడు ఇంద్ర దేవుడు తన వజ్రాయుధంతో కొట్టడం వల్ల తన మూతి వికృతంగా మారి పోయినట్లు పురాణాల్లో పేర్కొన బడిందన్నారు.హిందూ గ్రంథాల ప్రకారం ఎనిమిది మంది చిరంజీవులు ఉన్నారని,చిరంజీవి అంటే మరణం లేని వారని అందులో హనుమంతుడు ఒకరు అని తెలియజేశాడు. కలియుగం అంతమయ్యే వరకు శ్రీరాముని పేరు జపిస్తూ భూమిపై నివాసం ఉంటాడని పండితులు చెబుతున్నారన్నారు.ఇదిలా ఉండగా హనుమంతుడిని ప్రసన్నం చేసుకునేందుకు హనుమాన్ చాలీసా పఠించాలని అన్నాడు. హనుమాన్ చాలీసా పారాయణం చేయడం వల్ల ఎలాంటి సంక్షోభాలనైన అధిగమించవచ్చని,మన ధైర్యం,బలం పెరుగుతుందని పేర్కొన్నాడు.అంతే కాదు మన శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు హనుమాన్ చాలీసాలో అనేక రహస్యాలు దాగి ఉన్నాయని అన్నారు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు,మహిళా భక్తులు,బెగుళూర్ గ్రామానికి చెందిన భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం వీడియో ప్రజెంటేషన్‌ను

ప్రత్యేకంగా వీక్షించిన ఎర్రబెల్లి

◆ బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి నవభూమి ఆగస్టు 05:జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ నందు, మంగళవారం మధ్యాహ్నం 12:00 గంటలకి ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం పై వీడియో ప్రజెంటేషన్ నిర్వహించగా,ఈ కార్యక్రమం జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లైవ్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం ప్రత్యేకంగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి ఈ 2 యేండ్ల పాలనా గాలి మోటార్లు ఎక్కి గాలి ముచ్చట్లు చెప్పడానికే సరిపోయింది.సోషల్ మీడియా వేదిక గా చేసుకొని అబద్దపు మాటలతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం పాలన పక్కకు పెట్టి రాజకీయ కక్ష సాధింపులే లక్ష్యంగా నడుతుంది.ఆనాడు గోదావరి నది పై అడ్డగోలుగా ప్రాజెక్టు లు కట్టి తెలంగాణా కి నీళ్లు రాని పరిస్థితుల్లో కేసీఆర్ ముందు చూపుతో కాళేశ్వరం పూర్తి తెస్తే తెలంగాణా సస్యశ్యామలం అయింది.అలాంటి ఈ కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరు.పోలవరం 3 సార్లు కూలితే ఒక్కసారి కూడా ఎన్డీఎస్ఏ రిపోర్ట్ లేదు కానీ ఇంత పెద్ద కాళేశ్వరం లో ఒక్క మేడి గడ్డ బ్యారేజి లో 2 పిల్లర్లు కుంగితే రిపేర్ చేసే వెసులుబాటు ఉన్న దాన్ని వారి రాజకీయ లబ్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాద్దాంతం చేస్తున్నారు.రేవంత్ పాలన అంత ఒక టీవీ సీరియల్ లా నడుస్తోంది మొన్నటివరకు ఫార్ములా 1 కేసు అన్నారు నిన్న ఫోన్ ట్యాపింగ్ అన్నారు అందులో ఏం చేయలేకపోయే సరికి నేడు కాళేశ్వరం మీద పడ్డరు.తమ్మిడి హెట్టి నుండి మేడి గడ్డకు ఎందుకు మార్చారు హరీష్ రావు చాలా చక్కగా వివరించారు.ఈ పోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యం కాళేశ్వరం పై ఈ కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను, వాస్తావాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళటమే మన కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్ పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పుస్కూరి శ్రీనివాస్ రావు పాలకుర్తి మాజీ జెడ్పిటిసి,నల్ల నాగిరెడ్డి పాలకుర్తి మాజీ ఎంపీపీ,బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఏసీఎస్ చైర్మన్,మాచర్ల ఎల్లయ్య పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి,కారుపోతుల వేణు ఎఫ్ఏసీఎస్ వైస్ చైర్మన్,పాము శ్రీను పాలకుర్తి మండల ఉపాధ్యక్షులు,కడుదుల కరుణాకర్ రెడ్డి పాలకుర్తి గ్రామ అధ్యక్షులు,దొంతమళ్ళ గణేష్ మండల ఉపాధ్యక్షులు,బానోత్ మహేందర్ నాయక్ జిల్లా యువజన నాయకులు,వెన్నమనేని మురళీధర్ రావు జిల్లా నాయకులు,కత్తి సైదులు వల్మిడి మాజీ సర్పంచ్,మాటూరి యాకయ్య విస్నూర్ మాజీ ఎంపీటీసీ,కారుపోతుల వెంకటయ్య సీనియర్ నాయకులు,జంపాల అంజయ్య సీనియర్ నాయకులు,లకావత్ వెంకట్ మండల యువజన నాయకులు,బీరెల్లి రవి వర్మ మండల నాయకులు,కోలా నారాయణ సీనియర్ మండల నాయకులు,లకావత్ సురేష్ మండల యువజన నాయకులు,ఉప్పుల సాయి యువజన నాయకులు,పాలకుర్తి మండల మరియు అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో మంగళవారం రోజున కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ,పాఠశాల సిబ్బందికి సంబంధించిన పలు రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదులు,వంటశాల,డైనింగ్ హాల్,హాస్టల్ చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పట్ల కలియ తిరుగుతూ పరిశీలించాడు.పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది విద్యార్థుల పట్ల,కళాశాల పట్ల చూపెడుతున్న సమిష్టి కృషి పై సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ నిర్వహణలో ఇంకా మెరుగుదల కోసం పాఠశాల ప్రిన్సిపల్ కు,సిబ్బంది కి కొన్ని సూచనలు సలహాలు సూచించారు.విద్యార్థులతో కలిసి బోజనాలు చేశారు.తరగతులు బాగా జరుగుతున్నాయా,భోజనం బాగుంటుందా, మినరల్ వాటర్ ఇస్తున్నారా,ఉపాధ్యాయులు ప్రతిరోజూ హాజరవుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.వంటశాలలో తనిఖీలు నిర్వహించి వండిన వంటలను తనకీలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్,పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో బాలికల సంక్షేమ హాస్టల్ ప్రారంభించాలి

చేవెళ్ల,ఆగస్టు 05, నవభూమి :చేవెళ్లలో బాలికల సంక్షేమ హాస్టల్ ప్రారంభించాలని మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ చేవెళ్లలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే ఉన్న అద్దెభవన హాస్టల్ లో విద్యార్థులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటు న్నారని అన్నారు. చేవెళ్ల పట్టణకేంద్రంలో వివిధ కళాశాలలో చదువుతున్న ఇంటర్ బాలికల సంక్షేమ హాస్టల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో అద్దె భవనంలో ఉండేవారు కానీ ఈ సంవత్సరం వారికి భవనం లేక ఇంటి నుంచి రావడానికి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము. వెంటనే సొంత భవనం కోసం ప్రభుత్వ స్థలం పరిశీలించి స్థలం కేటాయించాలని చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ ,మల్లేష్ హరికృష్ణ ,ఆకాష్ ,వెంకటేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 58 మందికి జరిమానా

సిరిసిల్ల ఆగస్టు 5 నవభూమి బ్యూరో :మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ ఆదేశాల మేరకు14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 58 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులుమంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 58 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు సిరిసిల్ల మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు..సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ....ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలి

సిరిసిల్ల ఆగస్టు 5 నవభూమి బ్యూరో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గొల్లపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు.కోనరావుపేట మండలంలోని మర్తన్నపేట పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల రమణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకుంటుండడంపై హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసు కుంటూ ఇంటిని పూర్తి చేయడంపై యజమానురాలని అభినందించినారు. ఇంటికి బేస్ మేట్, రూఫ్ లెవెల్ కింద ఇప్పటికే రూ.2 లక్షలు లబ్ధిదారు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. ఆర్ సీ లెవెల్ పూర్తి అయినందున (మూడవ) చివరి చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.తన భర్తకు కంటి సమస్య ఉందని, ఆదుకోవాలని రమణ కలెక్టర్ కు విన్నవించారు. రమణ భర్తకు సిరిసిల్ల పట్టణంలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అధికారులకు సూచించారు.

నవభూమి
www.navabhoomi.in
8
హైదరాబాద్
బుధవారం
06, ఆగస్టు,2025

జాపతి రాజయ్య కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేత

రామగిరి, ఆగస్టు 05 నవభూమి న్యూస్:కల్వచర్ల గ్రామవాసి జాపతి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులు తన యొక్క నేత్రాలను దానం చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ సహకారంతో సేకరించి హైదరాబాద్ లోని ఎల్ వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ కి పంపడం జరిగింది. దానికి సంబంధించిన ప్రశంసా పత్రం, జ్ఞాపికను వారి కుటుంబసబ్యులకు అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక్ మాట్లాడుతూ.. కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి, వాటిని కాల్చివేయడం లేదా వాటిని పాతిపెట్టడం ద్వారా మనం వాటిని వృధా చేయకూడదు. లక్షలాది మంది భారతీయులు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు, నేత్రదానం ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. కంటిలోని దెబ్బతిన్న కార్నియాను ఆరోగ్యకరమైన కార్నియా తో భర్తీ చేయడం ద్వారా కార్నియల్ అంధత్వం ను తగ్గించవచ్చు. ఇది నేత్రదానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఒకరికి దృష్టిని బహుమతిగా ఇవ్వడం ఎంతో గౌరవప్రదమైన విషయం అని అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న జాపతి రాజయ్య కుమారులు శ్రీనివాస్, శేఖర్, కూతురు రమ మరియు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, మేకల మారుతి యాదవ్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి - అదనపు చార్జీలపై కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్

మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 5, నవభూమి ప్రతినిధి: వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించడంలో మీసేవ కేంద్రాలు జాగ్రత్తలు తీసుకోవాలని, అదనపు రుసుములు వసూలు చేసినట్లయితే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా సేవలు కొనసాగాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వ్యవహరించాలని సూచించారు. సర్టిఫికెట్ల అప్లికేషన్ సమయంలో అవసరమైన డాక్యుమెంట్లను మాత్రమే అప్లోడ్ చేయాలని, తప్పు డాక్యుమెంట్లు, ఖాళీ (ఎంప్టీ) పీడీఎఫ్‌లు లేదా మార్ఫింగ్ చేసిన డాక్యుమెంట్లు అప్లోడ్ చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే, వినియోగదారులతో మర్యాదగా, క్రమశిక్షణతో వ్యవహరించాల్సిన బాధ్యత మీసేవ నిర్వాహకులదేనని గుర్తుచేశారు. అనుమతుల్లేని లొకేషన్లలో మీసేవ కేంద్రాలు నిర్వహించినట్లయితే అవి రద్దు చేయబడతాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ మేనేజర్లు ప్రశాంత్, రఘుపతి, రాకేష్ శర్మ, అశోక్ కుమార్ తదితరులతో పాటు అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆల్బెండజో మాత్రలు తప్పకుండా ఇవ్వాలి: జిల్లా వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ

వీపనగండ్ల ఆగస్టు 6 నవభూమి: వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 11వ తేదీన జరిగే డి వార్మింగ్ డే కార్యక్రమం గురించి జిల్లా అధికారి డాక్టర్ వంశీకృష్ణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ఈనెల 11వ తేదీన జరిగే డి వార్మింగ్ డే కార్యక్రమంలో ఒకటి నుండి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండుజో మాత్రలు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు 200 ఎంజి మాత్రను పొడిచేసి ఇవ్వాలని అన్నారు. మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఫోర్ హండ్రెడ్ ఎం జి మాత్రలను పొడి చేసి ఇవ్వాలని అన్నారు. డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని రిజిస్టర్ లో పకడ్బందీగా పొందుపరచాలని అన్నారు. మండల పరిధిలోని పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తప్పకుండా ఇవ్వాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఆయుష్ వైద్యులు డాక్టర్ హేమ వర్ధన్,శ్వేత,కరుణ శ్రీ భాగ్యశ్రీ, ఆస్పత్రి సిబ్బంది దయామని, కాలమ్మ, ఏఎన్ఎం సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జనగామ నవభూమి ప్రతినిధి : అధికారులు అప్రమత్తంగా ఉండాలని వేడిగా వండిన ఆహార పదార్థాలను విద్యార్థినులకు పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో జఫర్గడ్ మండలంలోపర్యటించారు.ముందుగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, నాలుగవ రకం కస్తూర్బా బాలికల వసతి గృహం, తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల రహదారి సౌకర్యాలను పరిశీలిస్తూ మూడు విద్యాసంస్థలకు వెళ్లే దారిఇబ్బంది కరంగా ఉండడాన్ని గుర్తించి అంతర్గత రహదారులనిర్మాణానికి తగినప్రతిపాదనలుఇవ్వాలన్నారు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, గర్ల్స్ హోస్టల్లను సందర్శించి వంటగదిని, స్టోర్ రూమ్ను పరిశీలించారు. కూర గాయలను పరిశీలించి ఎప్పటి కప్పుడు తాజావి తెప్పించు కోవాలని తెలియజేసారు. గర్ల్స్ హోస్టల్ పరిశుభ్రతను పరిశీలించి ప్రశంసించారు. ప్రతి రోజు ఇలాగే పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట అదనపు డైరెక్టర్ సత్యమూర్తి,జిల్లా బాలికల పర్యవేక్షక అధికారి గౌసియాబేగం, మండలవిద్యాధికారి రఘునందన్ రెడ్డి, ఇంజనీర్లు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్,కెజిబివి ప్రత్యేక అధికారి స్వప్న,గ్రామ పంచాయతీ సిబ్బంది గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జ్యోతిలు ఉన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య దంపతులు పుట్టినరోజు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ కడారి విక్రమ్ సంపూర్ణ ఆయు రారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి,మంథని నియోజకవర్గం యూత్ అధ్యక్షులు చీమల సందీప్, ఓంసింగ్ నాయక్,గంట దేవదాస్,భూపెల్లి రాజు,బీరెల్లి మహేష్,రవి తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కాటారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తేదీ.25/07/2025 రోజున జరిగినటువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించి నటువంటి జవాలిన్ విభాగ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం విద్యార్థినిలు మాటూరి కావ్య 14 సంవత్సరాల విభాగంలో, సోయం వైష్ణవి 12 సంవత్సరాల విభాగంలో జావెలింగ్ త్రో ఈవెంట్లో లలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైనారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు గుర్శింగ విజయలక్ష్మి తెలిపారు.వీరు జనగామ జిల్లాలో తేదీ. 07.08.25 రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ శుభ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఎంపికైనటువంటి విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ,రజిత,సతీష్,సుజాత, కవిత,రాజునాయక్,ఇర్ఫాన్,సద్గుణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఫ్‌పిఓగా గుర్తించబడిన పిఎసిఎస్

మహాముత్తారం ఆగస్టు 5 నవభూమి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 4 సంఘాలు ఎఫ్ పిఓ లు గా గుర్తించబడినవని అందులో మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎఫ్ పి ఓగా సెలెక్ట్ కావడం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ తెలిపారు. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో మన సభ్యులే అనగా ఇదివరకు సంఘంలో సభ్యత్వం పొందిన సభ్యులే మళ్లీ సభ్యత్వం పొందవలసి ఉన్నందున ఒక్కో సభ్యుడు కనీసం 1500/- రూపాయలు చెల్లించి ఎఫ్ పి ఓ లో సభ్యునిగా చేరాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

కొడకండ్ల బోనాల జాతరలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్

హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి

పాలకుర్తి నవభూమి ఆగస్టు 05:జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల పండుగలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం ఎత్తి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామసు లు, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ...బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆరాధనా సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని,ఇలాంటి పండుగలు సాంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేస్తాయనే విషయాన్ని ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలిపారు.మహిళల భక్తి శ్రద్ధకు, సమాజంలో వారి పాత్రకు బోనాల పండుగ ప్రతిరూపమని అన్నారు.బోనం ఊరేగింపు సందర్భంగా డప్పు సప్పులతో గ్రామమంతా మార్మోగింది. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ స్వయంగా కలిసి అభినందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డిని గ్రామస్థులు ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సింగంపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

మహాముత్తారం ఆగస్టు05 నవభూమి: మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ రాధిక మరియు సూపర్వైజర్ నాగరాణి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ రమాదేవి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని పుట్టిన వెంటనే పిల్లలకు పాలు పట్టించాలని తల్లిపాలు అమృతం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

7న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు సొడ రమేష్

పాలకుర్తి నవభూమి ఆగస్టు 05 జనగామ జిల్లా బీజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన, సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి నియోజకవర్గ స్థాయి మండల అధ్యక్షులు,ఆపై స్థాయి నాయకుల సన్నాహక సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సొడ రమేష్,బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా సొడ రమేశ్ మాట్లాడుతూ.. ఈ మధ్యనే రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన ఎన్ రామచంద్ర రావు జనగామ జిల్లాలోని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి ఈనెల 7 వ తేదీన జనగామకి వస్తున్నారని,కావున పాలకుర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధికార ప్రతినిధులు కడుదుల నిరంజన్ రెడ్డి, చింత సృజన్, జిల్లా నాయకులు సాయిని ఝాన్సీ, పల్లె కుమార్ , వడ్లకొండ రవి భాగాల నవీన్ రెడ్డి, జగదీష్, పాలకుర్తి మండల ఉపాధ్యక్షులు యాదగిరి,వివిధ మండలాధ్యక్షులు పైండ్ల రాజేష్, గట్ల రాంబాబు, నూనె అనిల్, పులిగిల్ల ఉపేందర్, కట్టోజు భాస్కరచారి బసవ,భాస్కర్ లతో పాటు మండల నాయకులు అమరేందర్ ,జగదీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

హలో బీసీ..ఛలో డిల్లీ' కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:బీసీ లకు చట్ట సభల్లో,విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ లు కల్పించాలని కోరుతూ ఆగస్టు 7 న డిల్లీలో ఆలిండియా ఓబీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే హలో బీసీ చలో డిల్లీ కార్యక్రమానికి మంగళవారం రోజున కాటారం మండల బీసీ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.బయలుదేరిన వారిలో కొట్టే శ్రీశైలం,అంగజాల అశోక్, కొట్టే ప్రభాకర్,ఇస్లావత్ దేవన్,బడితల రాజయ్య, జంగిడి శ్రీనివాస్, రాజమల్లు,అట్టం రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు ఉన్నారు.

ప్రజాహిత బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రాఖి వేడుకలు

జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(5) ప్రజాహిత బ్రహ్మ కుమారిస్ ఈశ్వరీయా విశ్వవిద్యా లయలో మంగళవారం రాఖి పండుగ వేడుకలను ఘన%శీ%గా నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి%శీ%కేష్ కుమర్ను మర్యాద పూర్వకంగా కలసి రాఖి పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా బీసీ వెల్ఫేర్ జిల్లాఅధికారి బి.రవీందర్ను మర్యాద పూర్వకంగా కలసి రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులకు కూడా రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో బికే నిర్మల,బికే మోహిని, బికే శ్యాం,మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌లు పాల్గొన్నారు.

శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తమలపాకులతో అలంకరణ

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ మంగళవారం సందర్భంగా భక్తాంజనేయ స్వామి వారికి మరియు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, అభిషేకాలు,పంచ అమృత అభిషేకం,వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు.కాటారం మండల కేంద్రానికి చెందిన బచ్చు లలిత - అశోక్ దంపతుల సహాయ సహకారాలతో శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని 2500 తమల పాకులతో చూడ ముచ్చటగా అలంకరణ చేశారు. కాటారం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో శ్రావణ మాసం సందర్భంగా నెల రోజులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,శ్రావణ మాసం నెల రోజులు గోత్ర నామాలతో పూజలు చేయించు కోవాలని అనుకున్న వారు 516/- రూపాయలు చెల్లించి, ఆలయ ప్రధాన పూజారి నిఖిల్ శర్మ గారిని సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలియజేసారు. శ్రావణ మాసం నెల రోజులు స్వామి వారికి రుద్రాభిషేకం,ఆంజనేయ స్వామికి ఆకు పూజలు, ప్రతి మంగళవారం విశేషమైన అలంకరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులలో నిబంధనలు పాటించాలని డిఇఓ అబ్దుల్ ఘనికి వినతి పత్రం

అందజేసిన యుటిఎఫ్ జిల్లా నాయకులు

వీపనగండ్ల, ఆగస్టు 6 :గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు,స్కూల్ అసిస్టెంట్,పి.ఎస్.హెచ్ఎం లకు ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతుల ప్రక్రియలో మార్గదర్శకాలు అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్, డి టి ఎఫ్ నాయకులు డిఇఓ అబ్దుల్ ఘనిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాతు కొన్ని పాఠశాలల్లో ఉన్న పోస్టులను రద్దు చేయకుండా అవసరమైన చోటకు బదిలీ చేయాలని కోరారు. పదోన్నతులో సీనియార్టీ లిస్టులు,ఎస్సీ ఎస్టీల రోస్టర్ మెరిట్ లిస్టులను బహిర్గతపరచాలని కోరారు. కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ ప్రోసిడింగ్ వెంటనే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య, డిటిఎఫ్ బి. శ్రీనివాసులు, శివారెడ్డి రాష్ట్ర నాయకులు కే.ఏసోఫ్, మద్దిలేటి , చంద్రశేఖర్,యూటిఎఫ్ నాయకులు హమీద్, బి. వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప, మురళి, డి .రాము తదితరులు పాల్గొన్నారు.

చంద్రకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

బాలానగర్ నవభూమి ప్రతినిధి : బాలనగర్ మండలం బోడజానంపేట గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, బాలానగర్ మండల యూత్ వింగ్ నాయకులు చంద్రకాంత్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి వర్యులు, జడ్చర్ల మాజీ శాసన సభ్యులు డాక్టర్ చర్లకోలా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చంద్రకాంత్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జీసీసీ మాజీ చైర్మన్ రామావత్ వాల్యా నాయక్, జడ్చర్ల టౌన్ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పిట్టల మురళి, బాలానగర్ మండల యూత్ వింగ్ ప్రెసిడెంట్ సుప్ప ప్రకాష్,బాలానగర్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ గుడిసె బాలయ్య ముదిరాజ్, టైగర్ నర్సిములు,మాడెమోని నర్సిములు, నరేష్, శివ, శంకర్, ముత్తనోళ్ల రామకృష్ణ, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు కేతవత్ రవి నాయక్ జన్మదిన వేడుకలు

విషెస్ తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి

బాలానగర్ నవభూమి ప్రతినిధి : బాలానగర్ మండలం జాలుగడ్డ తాండ మాజీ సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రవి నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి కేక్ తినిపించి రవి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రవి నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి టేక్ తినిపించారు. తన జన్మదిన సందర్భంగా విషెస్ తెలిపి కేక్ కట్ చేసిన ప్రతి ఒక్కరికి రవి నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతులకు 50% రాయితీతో పనిముట్లు

మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ

కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మహిళా రైతులకు 2025 - 26 సంవత్సరానికి గాను 50% రాయితీతో మొత్తం 192 పనిముట్లు కేటాయించడం జరిగిందని కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలియజేసారు.బ్యాటరీ స్ప్రేయర్ లు - 125,పవర్ ఆపరేటర్స్ - 40,కల్టివేటర్/కేజీ వీల్స్/డెస్క్ హ్రో - 10, రోటవేటర్స్ - 8,విత్తన,ఎరువులు వేసే మిషన్ - 2,బ్రష్ కట్టర్ - 3,పవర్ టిల్లర్ - 2, పవర్ వీడర్ - 2, వరి గడ్డి కట్టే మిషన్ - 2 లు కేటాయించడం జరిగిందని,భూమి కలిగిన మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇందుకు కావాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్ జిరాక్స్,ట్రాక్టర్ కు సంబంధించిన వస్తువుల కొనుగోలు కొరకు ట్రాక్టర్ ఆర్సీ,డీటెయిల్స్,పాస్ ఫోటో,సంబంధిత పత్రాలు జత చేసి మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.